మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిని నియమిస్తున్న ఎమ్మెల్యే

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఇనుగుర్తి, అక్టోబర్ 18 : మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇనుగుర్తి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ రహీంను ఎమ్మెల్యే నియమిస్తూ నియామకపు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, మైనార్టీ సోదరులందరం కేసీఆర్ వెంటె ఉంటామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

మహబూబాబాద్, అక్టోబరు 18 : రైతులకు ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మితే సదరు వ్యాపారుల లైసెన్స్‌ను రద్దు చేస్తామని మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో పలు ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్‌కు సంబంధించిన బిల్లులను, రికార్డులను వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. రైతులు లైసెన్స్‌లు ఉన్న షాపుల్లోనే ఎరువులను విక్రయించాలన్నారు. ఎరువులతో పాటు ఇతర మందులను విక్రయించాలని చూస్తే సహించేదిలేని స్పష్టం చేశారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రోస్, మార్క్‌ఫెడ్‌ల ద్వారా యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులను వ్యాపారులు మోసగిస్తే సమించేదిలేదని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే రెడ్యాను కలిసిన ఎంపీపీ అరుణ

మరిపెడ, అక్టోబర్ 18 : డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫాం అందుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను బుధవారం మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు ఉగ్గంపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోడ్పాటుతో మండలంలోని వివిధ గ్రామాలు, గిరిజన తండాల్లో అంతర్గత రహదారులు, మెరుగైన మౌలిక వసతులు ఏర్పడినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

మరిపెడ, అక్టోబర్ 18 : ఎన్నికల నేపథ్యంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు కొనసాగుతున్నాయి. బుధవారం ఎస్సై దూలం పవన్ ఆధ్వరంలో తనిఖీలు చేశారు. అక్రమంగా మద్యం, నగదు తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మానుకోటలో బతుకమ్మల కోలాహలం

### ఆట, పాటలతో హోరెత్తిన పట్టణం

మహబూబాబాద్, అక్టోబర్ 18 : మానుకోటలో బతుకమ్మలతో పట్టణమంతా కోలాహలంగా మారింది. బతుకమ్మ ఆటాపాటలతో పట్టణమంతా హోరెత్తిపోయింది. చిన్నారులు, యువతులు బతుకమ్మ పాటలకు స్టెప్పులేశారు. మహబూబూబాబాద్ జిల్లా కేంద్రంలోని దేవాలయాలు, చిల్డ్రన్స్ పార్కు, అపార్డుమెంట్లు బతుకమ్మల ఆట, పాటలతో కిక్కిరిసిపోయాయి. మూడు కొట్ల సెంటర్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. పట్టణంలో నూతనంగా నిర్మించిన సురేంద్రహైట్స్ అపార్ట్‌మెంట్ వద్ద బతుకమ్మ సంబురాలు కోలాహాలంగా జరిగాయి. కన్యకాపరమేశ్వరీ, బ్రహ్మంగారి అలయం, వేణుగోపాలస్వామి, మార్కండేయ , రామాలయ ఆలయాల్లో మహిళలు ఐదోరోజు అట్ల బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కల్యాణి, సాయితేజ, కృష్ణసాహితీ, సాయిలక్ష్మి, లిఖిత, బార్గవి, విమల, సరస్వతి, శ్రీలక్ష్మి, శ్రావణి, హేమలత, జయశ్రీ, తార పాల్గొన్నారు.

గార్ల: వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

**కురవిలో..**

కురవి: కురవి,సీరోలు మండలాలలోని గ్రామగ్రామానా బుధవారం ఐదో రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పువ్వుతో అందంగా పేర్చిన బతుకమ్మలతో ర్యాలీగా బయలెల్లారు. కోలాటాలు ఆడిపాడి సంబురాలు జరుపుకున్నారు.

**సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ**

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో అటుకుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఉయ్యాల పాటలు మహిళల అప్యాయతకు అనురాగానికి నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

**ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..**

నెల్లికుదురు: స్థానిక నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, అందరూ కలిసి, సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆరిగకూటి శ్రీనివాసారెడ్డి మాట్లాడారు. తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్‌కుమార్, అధ్యాపకులు ప్రకాశ్‌బాబు, కవిరాజ్, రామ్మూర్తి, రఘురాం, శ్రీనివాస్, నాగేశ్వరరావు, మహేందర్, రామ్మూర్తి, బాబు, సుధాకర్, యాకన్న, సతీశ్ సుభాష్, స్పందన, అధ్యాపకేతర బృందం సైదా, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీశంకర్, మంగమ్మ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

**మరిపెడలో..**

మరిపెడ: మున్సిపల్ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్నారు. బుధవారం బీచ్‌రాజుపల్లిలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు గుడిపూడి మంజుల నవీన్ పాల్గొన్నారు. తండాధర్మారం, తానంచర్ల, ఎల్లంపేట, చిల్లంచర్ల, వీరారం తదితర గ్రామాల్లో నిర్వహించిన వేడుకలో ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదారవీంద్రనాయక్ పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో..**

దంతాలపల్లి: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఐదో రోజూ అటుకుల బతుకమ్మగా కొలిచారు. ఆడబిడ్డలంతా ఒక్కచోట చేరి కోలాటాలు వెస్తూ బతుకమ్మ పాటలు పడుతూ సంబురాలు జరుపుకున్నారు.

**గార్లలో..**

గార్ల: మండల పరిధిలోని వేట వేంకటేశ్వర స్వామి ఆలయం, పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీ రా బన్సీలాల్ మాట్లాడు తూ బతుకమ్మ తెలంగాణ సాం స్కృతిక చిహ్నమన్నా రు. ఈ కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్ రావు, సుజాత, కవిత, రమ, లక్ష్మి పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : బాలికల కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థులు, అధ్యాపకులు

# కొనసాగుతున్న దుర్గామాతకు పూజలు

నర్సింహులపేట : అన్నదానం చేస్తున్న దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు

మరిపెడ, అక్టోబర్ 18 : దుర్గమాత శరన్నవరాత్రి ఉత్సవాలు మున్సిపల్ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా కొనసాగుతున్నాయి. గుండెపూడి, చిల్లంచర్ల, ఎల్లంపేట, మరిపెడ తదితర గ్రామాల్లో నెలకొల్పిన దుర్గమాత బుధవారం అన్నపూర్ణగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా పలుచోట్ల భక్తులు సామూహిక లలిత సహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సముద్రల లక్ష్మీ నర్సింహాచార్యులు, హరిప్రసాద్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

**మహాలక్ష్మీ అవతారంలో..**

కురవి: కురవి, సీరోలు మండలాల వ్యాప్తం గా దుర్గాదేవీ శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. బుధవారం అమ్మవారు మహాలక్ష్మీ అవతారం భక్తులకు దర్శణమిచ్చారు. కురవి బస్టాండ్ సెంటర్‌లో వీరభద్రస్వామి కళాశాలల కరస్పాండెంట్ రాపర్తి శ్రీనివాస్-జ్యోత్స్న దంపతులు వేదపండితుడు చదువుల సాంబయ్య ఆధ్వర్యంలో పూజాధికాలను నిర్వహించారు.

**అన్నదానం**

నర్సింహులపేట: మండలంలోని పడమటి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద బుధవారం దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్వంలో అన్నదానం చేశారు. సుమారు వేయి మందికి అన్నదానం చేయడంపై గ్రామ ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు సాయిరెడ్డి, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, యాకన్న, కర్ణకర్ సతీశ్, కనకాచారి, వెంకన్న, నవీన్‌చారి, కొమురయ్య ఉన్నారు.

**చిన్నగూడూరులో..**

చిన్నగూడూరు: దేవి నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు జయ్యారం, తదితర గ్రామాల్లో బుధవారం దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత లలితా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో దుర్గామాతకు పసుపు కుంకమలతో పూజలు చేసి, మొక్కలు చెల్లించుకున్నారు.

దంతాలపల్లి : దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న భక్తులు

**దంతాలపల్లిలో..**

దంతాలపల్లి: మండలంలో దేవీశరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం నాలుగో రోజు అమ్మవారు బాలత్రిపురా సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రేపోణి గ్రామంలో అమ్మవారి మండపం వద్ద మహా అన్నదానం చేశారు.

**మహబూబాబాద్‌లో..**

మహబూబాబాద్: జిల్లా కేం ద్రంలోని సురేంద్రహైట్స్‌లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవా రం నాలుగో దుర్గామాతను గాయత్రిదేవి రూ పంలో అలంకరిం చారు. అనంతరం ప్రత్యేక పూ జలు చేశారు. భక్తులు పాల్గొన్నారు.

కురవి: అమ్మవారి వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మహబూబాబాద్‌లో..